## పంప్‌గౌస్ గూడెం కొట్టాల ప్రజల
# సమస్యలను పరిష్కరిస్తాం .. టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని 43, 44 వార్డుల పరిధిలోని అశోక్‌నగర్ పంప్‌హౌస్ గూడెం కొట్టాల ప్రజల సమస్యలు తాను తప్పక పరిష్క రిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ హామి ఇచ్చారు. గూడెం కొట్టాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టీజీ పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానికులందరు టీజీ భరత్‌కు మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం భరత్ మాట్లాడుతూ ఇళ్ళ కోసం కొన్నేళ్లుగా పోరాడుతున్న వీరి సమస్యను తాను గెలువగానే పరిష్కరిస్తానన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్‌తో చర్చించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వీరందరికి న్యాయం చేస్తామన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వీరిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈప్రభుత వ్వంలో అన్నిధరలు పెరిగిపోయి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పెద్ద ఉశేన్, చిన్న ఉశేన్, సయ్యద్ ఉశేన్, కుమార్, ఏసు, హరి, రాజశేఖర్‌రెడ్డి, మనోజ్, ప్రభా కర్, స్వర్ణలత, కష ్ణవేణి, నాగేశ్వర్‌రావు, రవికుమార్, ఆశోక్, వెంకటేష్ లోకేష్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతున్న వైసిపి ప్రభుత్వం

- 4వ విడత వైఎస్సార్ ఆసరా పథకం ప్రారంభం
- ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలో సుడిగాలి పర్యటన
- అనంతపురం జిల్లాలో జరిగే సిద్ధం కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరాండి

: ఎంఎల్‌ఏ శిల్పా



**వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తూ మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతున్న వైసిపి ప్రభుత్వాని చూస్తుంటే కళ్ళలో ఆనందబాష్పాలు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలో సుడిగాలి పర్యటన కొనసాగించారు. వడ్లరామా పురం గ్రామంలో రైతు భరోసా నూతన భవనంను ప్రారంభించేందుకు నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, నియోజకవర్గ వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డిలు హాజరైయ్యారు. అనంతరం వడ్లరామాపురం గ్రామం నుంచి కొట్టాలచెరువుకు వెళ్లే రోడ్డుకు రూ.7.10కోట్లతో బిటి రోడ్డుకు భూమి పూజ చేశారు.** ఆత్మకూరు ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :

ఎంఎల్‌ఏ శిల్పా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. పొదుపు మహిళలకు వైఎస్సార్ నాల్గోవ విడతలో రూ.4,58,21,849 చెక్కును పొదుపు మహిళల ఖాతాలో

• వివరాలు 2లో

మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామంలో బిటి రోడ్డును రూ.2.10కోట్లతో పెద్దఅనంతాపురం వరకు పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గుడి నిర్మాణం కోసం కొత్తరామాపురం గ్రామ ప్రజలకు రూ.50వేలు విరాళం అందజేశారు. ఇందిరేశ్వరం గ్రామంలో సేవలాల్ మహరాజ్, మారెమ్మ తల్లి గుడి నిర్మాణానికి సొంత నిధులు రూ.50వేలు అందజేశారు. గుండె పోటుతో ఇటీవలే కాలంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన కట్టెల రఫిక్ కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. వడ్లరామాపురంలో ముస్లిం స్మశాన వటికకు రూ.18లక్షలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను ప్రారంభించారు. పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన నాల్గోవ విడత వైఎస్సార్ ఆసరా పథకం క్రింద చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పొదుపు మహిళలు ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని పూలవర్షంతో స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళలు గజమాలతో భారీ ఎత్తున్న ఎంఎల్‌ఏ శిల్పాను సన్మానించారు. కేక్ కట్ చేసి మహిళలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా బహిరంగలో

# బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**-ఆళ్లగడ్డలో అన్నివర్గాలకు మేమున్నాం -మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆళ్లగడ్డలో అన్నివర్గాల ప్రజలక అండగా మేమున్నామని ఆళ్లగడ్డను అమరావతితో పోటీపడి అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ తెలిపారు. శనివారం స్థానిక భూమా నాగిరెడ్డి నివాస ప్రాంగణంలో బిసి నాయకుల అధ్వర్యంలో జయహో బీసీ సభను నిర్వహించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలపై జరిగే అనా ్యయాలను, దాడులను అమ్రాలను గ్రామస్థాయి, వార్డుస్థాయిల్లోకి తీసుకువెళ్లి తెలియజేయాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా టిడిపి అధ్యక్షులు చంద్రబాబు తీసుకువెళ్తుంటే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కఛాన్స్ అని ప్రజల తలమీద చేయి వేసి రా ష్ట్రాన్ని వెనక్కు నెట్టారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన విదేశీ విద్య, 34 బీసీ పథకాలను రద్దుచేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదని, రైతులకు భరోసా లేదని, రాష్ట్రానికి రాజధాని లేదని పరిశ్రమలు రావడానికి భయపడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆళ్లగడ్డలో నిరుద్యోగ సమస్య తీర్చేందుకు రెండు ఫ్యాక్టరీలు నిర్ ్మస్తామని చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారన్నారు. ఆళ్లగడ్డలో వైసీపీ నాయకులు తమ దౌర్జాన్యాలతో ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ ప్రజలకు ఏ సమస్య వచ్చినా విఖ్యాత్, భార్గవ్‌ల సహకారంతో ప్రతి సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు అండగా మేమున్నామని ఆమె తెలిపారు. అనంతరం యువ నాయకులు భూమా విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ మా తల్లిదండ్రులైన శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిలు నేర్పిన కులం మతం చూడని సేవా గుణంతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్‌సి కాదు..దగా డిఎస్‌సి..!

**:- మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**



**ఆదోని,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి వదిలింది మెగా డిఎస్‌సి కాదు..దగా డిఎస్‌సి.. అని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్ ్జ మీనాక్షినాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 50,892 ఖాళీ లుంటే 6,100పోస్టులకే నోటి ఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే,డిఎస్‌సి పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని జగన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి సిద్దమయ్యాడని,సిఎం జగన్ జనవరి 1న జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగున్నరేళ్లు చేసిందేమీ లేదన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో 50,892ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని ఇప్పుడు జగన్‌రెడ్డి కేవలం 6,100ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా బోత్స కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డిఎస్‌సి,జాబ్ క్యాలెండర్,2.32లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలన్నారు. జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపిలో 24శాతం ఉందన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నిరుద్యో గాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్‌గా ,గంజాయి ఉత్పత్తిలో నెంబర్‌వన్‌గా రాష్ట్రాన్ని గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌రెడ్డిదేనన్నారు. ఉద్యోగాలు,ఉపాధి కల్పించలేని జగన్‌రెడ్డి చేతగానిత ్నంతో రాష్ట్రవ్యాప్తంగా 1745మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు. గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలసపోతున్నారన్నారు. అధికార పార్టీ నాయకులతో పాటు అధికారులు కూడా గంజాయి రవాణాకు పాల్పడుతున్నారన్నారు. టిడిపి పాలనలో ఏపి పెట్టుబడుల్లో ప్రథమస్థానంలో ఉంటే నేడు గంజాయి రవాణాలో ప్రథమస్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్ ఆడుకుంటున్నారన్నారు. జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదు..సైకో మామా..అని ఎద్దేవ చేశారు.

# ఉద్యోగుల వివరాలను అప్‌లోడ్ చేయండి - డీఆర్ఓ



2లో

**కర్నూలు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది యొక్క వివరాలను ఆన్లైన్ లోని ఎన్ఐసి పోర్టల్ లో వేగవంతంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధు సూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కమ్యూనికేషన్ సెంటర్ లో ఉద్యోగస్తుల వివరాల నమోదు ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేది నుంచి ఉద్యోగస్తుల వివరాలను ఎన్ఐసి పోర్టల్ అప్లోడ్ చేసే ప్రక్రియ ప్రారంభమైనదని, అందులో భాగంగా కలెక్టరేట్ లోని కమ్యూనికేషన్ సెంటర్ ను సందర్శించి నమోదు వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగుల నమోదు ప్రక్రియను పూర్తి చేయుటకు గాను అన్ని శాఖల డిడిఓలు వారికి కేటాయించిన సమయంలో కమ్యూనికేషన్ సెంటర్ కు వచ్చి వారి కార్యాలయ సిబ్బంది యొక్క వివరాలను ఎన్ఐసి పోర్టల్ నమోదు చేయించాలన్నారు. ఇప్పటి వరకు 4688 మంది ఉద్యోగుల వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే..రాష్ట్రాల అభివృద్ధి..!

**- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**



**తుగ్గలి,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధితోనే..రాష్ట్రం అభివృద్ ్ధ..చెందు తుందని,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధి లోని బొందిమడుగుల గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ రైతుభరోసా,విలేజ్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి నాయకులు,నునసరాళ్ల సర్పంచ్ గౌరవ సలహాదారుడు గోపాల్‌రెడ్డి,ఎంపిటిసి జల్లా సుంకన్న,శ్రీనివాసులురెడ్డి,మునిరెడ్డి ,సచివాల య కన్వీనర్ ముడియాల ఈశ్వర్‌రెడ్డి,ప్రతా ప్‌రెడ్డిలు గజమాల వేసి బాణసంచా కాలుస్తూ డప్పు వాయిద్యాల మద్య ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,పేద ప్రజలకు సిఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి డిబిటి ద్వారా లంచాలకు తావులేకుండ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిరుపేద విద్యార్థులకు జగనన్న విద్యాకానుక,అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన,వసతి దీవెన,జగనన్న గోరుముద్ద,8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు,ప్రతి క్లాస్ రూంలో డిజిటల్ బోర్డులు,నాడు-నేడు పనుల్లో భాగంగా తరగతి గదుల నిర్మాణాలు చేపట్టి విద్యకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి నెల 1వ తేదీన సూర్యోదయం కాకముందే వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి అవ్వ,తాతలు,వితంతువులు,ఒంటరి మహిళలకు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్,సిసిరోడ్లుతో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేశారన్నారు. ప్రతిరైతుకు రైతుభరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు,ఎరువులు,పురుగు మందులతో పాటు రైతుభరోసా మరెన్నో పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ఈ పథకాలన్నీ రాబోయే రోజుల్లో కొనసాగాలంటే మరోసారి జగనన్నకు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,గుంత రఘు, అట్లా బసిరెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి,మారెళ్ల సుధాకర్‌రెడ్డి, లింగన్న,ముక్కెళ్ల వెంకటేష్,బొందిమడుగుల మెహబూబ్ భాష,లాలు,ఫీల్డ్ అసిస్టెంట్ మునిస్వామి,లింగనేనిదొడ్డి గిడ్డయ్య,రామాంజి, ప్రతాప్‌తో పాటు మరింతమంది వైసిపి నాయకులు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాము

**కోవెలకుంట్ల,సంజామల,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మా ముఖ్యమంత్రి పాదయాత్రలో ఎన్నికలో ఇచ్చిన హామీనీ పూర్తిగా నేరవేర్చాడు మీకు కూడా మరో మారు ఫ్యాన్ గుర్తుపై మరోమారు బటన్ నొక్కాలని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పిలుపు నిచ్చారు. పొదుపు మహిళలకు ఎన్నికల సమయంలో పాదయాత్రలో ఇచ్చిన విదముగా పొదుపు మహిళలకు జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అసరాకింద మూడు విడతలుగా డబ్బులు బ్యాంకులో జమ చేశాడు.మూడవ విడత డబ్బులు జమ కాగా దానికి సంబందించిన చెక్‌ను శనివారము కోవెలకుంట్ల పట్టణంలో విఅర్‌యస్‌అర్ ఫింక్షన్ హాలునందు సంజామలల్లో మండల పరిషత్ కార్యాలయంలో అసరా చెక్‌ను పొదుపు మహిళలకు అందించారు.ఈసందర్బముగా ఏర్పాటు చేసిన సమావేషములో కాటసాని మాట్లాడుతూ మా నాయకుడు ఇచ్చిన మాటకు కట్టుబడి అజరా పూర్తిస్థాయిలో అందించాడని చెప్పారు. అందుకే రాబోవు ఎన్నికల్లో మా నాయకుడిని నన్ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో యంపిపి భీమిరెడ్డి ప్రతాపరెడ్డి చిక్కేపల్లిప్రసాదరెడ్డి సప్తగిరి నాగేశ్వరరెడ్డి మండల పార్టి అద ్యక్షులు నాగార్జునరెడ్డి లాయరు మదుసూదనరెడ్డి సొదరదిన్నె సర్పంచు మదుసూదనరెడ్డి యండిఓలు సయ్యదున్నీసా, నాగకుమారు.ఈఓపిఅర్‌డి రాదిక,గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, కోవెలకుంట్ల సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు సూర్యానారాయణరెడ్డి,వెలుగు ఎపియంగురుస్వామి సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి అయ్యాయన్నారు. శనివారం 23వ వార్డులో రూ.45.5 లక్షల వ్యయంతో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కౌన్సిలర్ రాజ్యలక్ష్మీ, ఇంచార్జీ పార్థసారధితో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రూ.20 లక్షలు, మున్సిపల్ సాధారణ నిధుల నుండి సిసి రోడ్లు, డ్రైనేజీ కల్వర్టులు, పైపులైన్లు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. అయా వార్డుల ప్రాధాన్యతను బట్టి దశలవారిగా పనులు చేస్తున్నామన్నారు. అవసరమైన పనులను గుర్తించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసిన వైయస్‌ఆర్‌సీపీ పార్టీని గెలిపించి అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీతా అమృతరాజు, వైసీపీ నాయకులు పుల్లయ్య, మహేశ్వరీ, ఉశేనమ్మ, టైలర్ శ్రీను, శిల్పా రమణ, తిక్కన్న, చిన్న, నరసింహులు, శివకుమార్, శేఖర్, మద్దిలేటి గౌడ్, కళ్యాణి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి..సంక్షేమం..సాధ్యం..!

**:- వైకాపా పార్టీకి కార్యకర్తలే..వెన్నముక..**

**:- వైసిపి జిల్లా కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షులు,మేయర్ బివై రామయ్య**

2లో



**ఆలూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి..సంక్షేమం..సాధ్యమవుతుందని వైసిపి జిల్లా కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షులు,మేయర్ బివై రామయ్యలు అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలోని ఉమాకళ్యాణ మండపంలో ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వైసిపి జిల్లా కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షులు రామయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఉచిత విద్యుత్,ఫీజురీయింబర్స్‌మెంట్ తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మదిలో రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన తనయుడు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల కోసం నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను ఇంటి గడప వద్దకే అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి,సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ముఖ్యమంత్రి జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని ఎద్దేవ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబుకు మతిభ్రమించిందన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు ధైర్యం లేక జనసేనతో పొత్తు పెట్టుకున్నారన్నారు. ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా విరుపాక్షిని సిఎం జగన్ నియమించారన్నారు.

# కాటసాని మీద చేసిన భూకబ్జాల అరోపణలను నిరూపించడానికి సిద్దం



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై మేం చేసిన అరోపణలు నిరూపించడానికి సిద్దంగా ఉన్నామని గౌరు చరితా వెంకటరెడ్డి దంపతులు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈసందర ్భంగా వారు మాధవీనగర్‌లోని విలేఖరులతో మాట్లాడుతూ చేసిన కాటసానిపై మేం చేసిన భూకబ్జాల అరోపణలు నిరుపించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పాణ్యం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ గౌరు దంపతులు భూ కబ్జాలపై నిరాధార అరోపణలు నాపై చేస్తున్నారు. అధికారులతో కలిసి వస్తాను నాపై గానీ, నా అనుచరుల పేరు ఉండి నిరూపిస్తే రాజకీయాలకు మరియు నా అస్తులు ఇవ్వడానికి సిద ్ధం అని ఛాలెంజ్ విసిరడం జరిగిందన్నారు. దీనికి మేం సిద్దంగా ఉన్నామని గౌరు దంపతులు పేర్కొన్నారు. దూపాడులో సర్వేనం.139లో లక్ష్మీపురం 789 సర్వేనం.లో హరినాథ్‌రెడ్డి, ఎన్నారై ప్లాట్ కబ్జా, ఓర్వకల్లు మండల వక్ ్ఫబోర్డు భూమి ఇలా చాల ఉన్నాయని చర్చకు వచ్చి బాధితులకు మీర కబ్జాచేసిన భూమిని వారికి రాసి బాధితులకు న్యాయం చేయాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నామన్నారు. గోరు కల్లు రిజర్వాయర్‌ను రూ.115 కోట్లతో టిడిపి అభివృద్ధి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే పాణ్యం అభివృద్ధి జరిగిందన్నారు. మీ హయాంలో ఏమి జరిగింది చెప్పుకోలేక ఇళ్లప ్టాలు ఇస్తాం, ఎన్నికల్లో మళ్లీ వైసీపీకి ఓటు వేయండని కొత్తనాటకం ఆడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి 15 రోజులకొకసారి నీరువస్తుంది. గతంలో మీరు ఇచ్చిన హామిలు ఏమయ్యాయని రోజు రోజు నీరు విడుదల చేస్తామన్నారు. ఈసమా వేశంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఓర్వ కల్లు మండల నాయకులు పాలకొలను సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తమ్‌రెడ్డి, గడివేముల మండల అధ్యక్షులు దేశం సత్యానారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మాదేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి..సంక్షేమం..సాధ్యం..!

**(మొదటి పేజీ తరువాయి)** రెండు నెలల్లో జరుగు ఎన్నికల్లో రాష్ట్ర సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, కర్నూలు ఎంపిగా గుమ్మనూరు జయరాం,ఆలూరు లో ఎమ్మెల్యేగా విరుపాక్షిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైకాపా పార్టీకి కార్యకర్తలే వెన్నముక అని కార్యకర్తలు బాగుంటేనే పార్టీ పటిష్టంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్క కార్యకర్త ఎన్నికల కోసం సైనికుల్లా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలు,నాయకులు విభేదాలు లేకుండ అందరు కలిసికట్టుగా ఉండి అందరి సమిష్టి కృషితో వైకాపా పార్టీ విజయానికి కృషి చేయాలని వారన్నారు. ఈ నెల 10న అనంతపురంలో జరిగే సిద్దం..! కార్యక్రమానికి నియోజకవర్గంలోని కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఎంతో నమ్మకం ఉంచి ఆలూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించినందుకు ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలకు తాను,తమ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిఎం జగన్ ఎనలేని కృషి చేశారన్నారు. బిసిలకు వైకాపా పార్టీలో సముచిత స్థానం కల్పించారన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు. అనంతరం రామసుబ్బారెడ్డి,బివై రామయ్యలను సన్మానించి సిద్దం..! కరపత్రాలను విడుదల చేశారు. ఈ



కార్యక్రమంలో జెసిఎస్ జిల్లా కన్వీనర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి,వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రామచంద్రనాయుడు, మండల కన్వీనర్లు మోరయ్య,కప్పట్రాళ్ల మల్లికార్జున,చిన్నఈరన్న,పెద్దయ్య,నాయకులు జనార్ధన్‌నాయుడు,సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున,ఎంపిపి తనయుడు ఈసా,వైస్ ఎంపిపి భర్త హనుమన్న,వైస్ ఎంపిపి-2 తనయుడు కెంచప్ప, లుముంబా,జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,జెసిఎస్ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)



జమ కావడం జరిగిందన్నారు. ప్రతిపక్షల మోస పూరిత మాటలు నమ్మి మోస పోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వైసిపి మండల నాయకులు జడ్‌పిటిసి శివశంకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాజామోహన్‌రెడ్డి, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, కౌన్సిలర్లు కురుపాటి విజయ్‌చౌదరి, మారుబోతుల విజయ్, సుల్తాన్, యూనుస్, కలిముల్లా, బోయ పార్వతమ్మ, బోయ లక్ష్మమ్మ, పాణ్యం పార్వతి, మార్కెట్ యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్, పట్టణ ఉపాధ్యాక్షులు వరకవి నాగరాజు, జయకృష్ణ, వెలుగు ఎపిఎం పుల్లయ్య, మెప్మా సీఈఓ హుసేన్‌బి, పొదుపు సంఘాల లీడర్లు దరగమ్మ, మేరమ్మ, పరిమళ, ఉమాదేవి, మాజీ పట్టణ అధ్యక్షులు అంజాద్‌అలి, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు తదితరలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వివరాలను అప్‌లోడ్ చేయండి - డీఆర్ఓ

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది వివరాలను వేగవంతంగా పూర్తి చేయడానికి గాను అదనంగా కంప్యూటర్లు, సిబ్బందిని కేటాయించి ఉద్యోగుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి రామచంద్రరావు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఎటిఓ జయలక్ష్మి, ఎస్టీఓ సునీల్, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండండి - ఎస్ఐ తిరుపాలు



**బనగానపల్లె, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో సైబర్ నేరాల వల్ల చాలా మంది మోసపోతున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సైబర్‌క్రైమ్ ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయని నందివర్గం ఎస్ఐ తిరుపాలు తెలిపారు. శనివారం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామంలో ప్రజలకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఉద్యోగాల పేరుతో యువత మోసపోతున్నారని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని గుర్తు తెలియని వ్యక్తులు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని లేదా 100కు డయల్ చేసి తెలపాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల పట్ల స్థానికులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వాహన చోదకులు హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని ఇటీవల కాలంలో ప్రమాదాలు జరిగి తీవ్ర నష్టం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. హెల్మెట్ యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో నాటుసారా, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన వ్యాపారి శీలయ్య శెట్టి పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కాలేజిలో విద్యను అభ్యసిస్తున్న 70 మంది విద్యార్థులకు పరీక్షలు రాసే అట్టలు, పెన్నులు సొంత నిధులు వెచ్చించి పంపిణీ చేశారు. దీంతో దాత శీలయ్యశెట్టిని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగమల్లేశ్వరుడు, ఓబయ్య, రాజా దిలీప్ కుమార్, రామకృష్ణ, విజయ్‌భాస్కర్, జాన్సన్ ఆర్నాల్డ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆసరా చెక్కుల పంపిణీ

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆడిటోరియంలో నేడు ఆదివారం సాయంత్రం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆసరా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు కొలిమిగుండ్ల మండల ఏపీఎం తిరుపాల్‌రెడ్డి వెల్లడించారు. మండలంలో మొత్తం 915 గ్రూప్‌లకు సంబంధించి రూ.4.95కోట్ల ఆసరా నిధులు మంజూరయ్యాయని వీటిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా సంఘ ప్రతినిధులకు అందజేస్తారని వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు సంఘం సభ్యులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గోనెగండ్ల ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న సీఎల్. సోనిబాయి

**గోనెగండ్ల పిబ్రవరి 3 ప్రభాతవార్త :** గోనెగండ్ల ఎంపీడీవోగా సీఎల్ సోనిబాయి శనివారం విధులలో చేరారు. ఈసందర్భంగా ఆమె కార్యాలయాన్ని సందర్శించి ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. యువోపీఆర్డీ నాగేష్, బాబుబాస్కర్, పంచాయతీ కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, రహిమాన్, కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను కలిశి పూలబోకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతపురం జిల్లాలోని మడకశిర ఎంపీడీవోగా పనిచేస్తూ గోనెగండ్ల ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవో సోనిబాయి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటానని , ప్రజలు ఏవైన సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి తనను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

## నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చర్యలు తప్పవు

**దేవనకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని సిఐ కె శ్రీనివాసులు అన్నారు. శనివారం సిఐ కె శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి మాచాపురం గ్రామ శివారులో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారుదారి ఎరుకల వెంకటేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 8లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే సుమారు 500లీటర్ల నాటుసారా తయారీకి వాడే బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలియజేశారు.

## యువతను నిలువునా మోసం చేస్తున్న వైసిపి..

:- తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్



**తుగ్గలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారమే పరమావధిగా యువతకు అనేక హామీలు గుప్పించి..అధికారంలోకి వచ్చిన తర్వాత తన అసమర్థత అరాచక పాలనతో యువతను నిలువునా మోసం చేశారని టిడిపి పార్టీ తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగం కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నా ఫలితం లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ యువతను మరోసారి మోసం చేసేందుకు మెగా డిఎస్‌సి పేరుతో మోసం చేయాలని చూస్తున్నారన్నారు. గత నాలుగున్నరేళ్లకు పైగా అధికారంలో ఉండి డిఎస్‌సి ఊసే ఎత్తని ముఖ్యమంత్రి ఎన్నికలు సమీపిస్తున్న వేల మెగా డిఎస్‌సి అంటూ యువతను మోసం చేసేందుకు మరోసారి ప్రయత్నం చేస్తున్నారని అయితే యువత, నిరుద్యోగులు వైసిపి ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50,892 డిఎస్‌సి పోస్టులు ఖాళీగా ఉంటే ఎన్నికల ముందు 6వేల డిఎస్‌సి పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వదలడం చాలా హాస్యాస్పదమని అన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు



**నంద్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి క్రీడాపోటీలు శనివారంతో ముగిసాయని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించగా క్రీడల్లో గెలుపొందిన జట్లకు, క్రీడాకారులకు శనివారం నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని ఇండోర్ స్టేడియంలో బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతి ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లను జేసీ అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం చివర్లో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పేరు..! - ఆయన ఎస్‌సి అయినందుకేనా..



**మద్దికెర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని రూ.43.60లక్షల వ్యయంతో నాల్గవ సచివాలయ నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది. శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గ్రామ సచివాలయాన్ని, శిలాఫలకాన్ని ప్రారంభించగా శిలాఫలకంలో అతిథుల పేర్లలో కూడా వివక్షత చూపుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అతిథుల పేర్లలో అది కూడా ఎంపిటిసి మెంబర్లు అయిన తర్వాత చివర్లో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు పేరును ఉంచడం జరిగిందని పార్టీలో సఖ్యత లేకపోవడం వల్ల అలా చేశారా..బొంబాయిలో ఉన్నాడు కార్యక్రమానికి ఎలాగో రాడు అని అలా రాయించారా..లేదా ఎస్‌సి కులానికి చెందిన వ్యక్తి చివరలోనే ఉండాలని రాయించారా..ఎందుకు ఆయన పేరును చివరలో రాయడం జరిగిందని మండలంలోని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు.

## మద్దికెర ఎంపిడిఓగా అలివేలమ్మ



**మద్దికెర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మద్దికెర మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా అనంతపురం జిల్లా కంగానపల్లె మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహించిన టి అలివేలమ్మ సాధారణ ఎన్నికల్లో భాగంగా మద్దికెర ఎంపిడిఓగా శనివారం భాద్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి, ప్రభుత్వ నియమ, నిబంధనలకనుగుణంగా విధులు నిర్వహిస్తానన్నారు.

## ఆర్‌యు వర్శిటి వైస్ ఛాన్సలర్‌గా అవకాశం ఇచ్చినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు



**కర్నూలు విద్య ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా తనకు అవకాశం కల్పించినందుకు ఆచార్య బి సుధీర్ ప్రేమ్‌కుమార్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్‌కు ధన్యవాదాలు తెలిపారు. వర్శిటి విసిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆచార్య సుధీర్ ప్రేమ్‌కుమార్ శనివారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధికి మార్గదర్శనం చేయాల్సిందిగా ఆయనను కోరడం జరిగింది. ఈసందర్భంగా వర్శిటి విద్యావిషయక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనివాల్సిందిగా గవర్నర్ సూచించారని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా డాక్టరు దినోత్సవం

**దేవనకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా డాక్టరు దినోత్సవం శనివారం దేవనకొండ పిహెచ్‌సి నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవనకొండ పిహెచ్‌సి వైద్యురాలు ఎన్ అరుణజ్యోతిని స్థానిక వైద్య సిబ్బంది శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా డాక్టరు దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా డాక్టర్లు అనారోగ్యంతో భాదపడుతున్న వారికి ధైర్యం చెప్పి చికిత్సలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, సూపర్‌వైజర్లు రంగస్వామి, సాయిబాబా, హనుమంతమ్మ, శ్రీధర్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, 104సిబ్బంది, పిహెచ్‌సి సిబ్బంది తదితరులున్నారు.

## నేడే జయహో బీసి సదస్సు

**నందికొట్కూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న జయహో బీసి సదస్సులో బీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి బీసి సంఘం నాయకులు పాణ్యం వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మంగారి మఠంలోని వి.ఎస్.ఎన్.పంక్షన్ హాలులో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు - ఎంపిపి బుగ్గన




**బేతంచెర్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సేవలన్ని ప్రజల ముంగిటకే చేరాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెండేకల్ గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఆయన రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి(బాబుల్‌రెడ్డి), బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, సర్పంచ్ రామక్కలతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోను మంచి విద్య, వైద్యం, రైతులకు వ్యవసాయం చేయడం పై అవగాహన కల్పించడం వంటి సంస్కరణలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడంతోనే రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాటి ద్వారా అందే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక జెడ్పీహెచ్ స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు పరమేష్, గోవింద్, ఎంపిటిసి మహేశ్వరమ్మ, గోపాల్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, మురళీధర్‌రెడ్డి, వెంకిరెడ్డి, ఎర్రెడ్డి, తెలుగు లక్ష్మన్న, రాముడు, సర్వేశ్వరరెడ్డి, తిరుపాలు, మౌలాలి, చాంద్‌బాషా, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, రైతుభరోసా కేంద్ర సిబ్బంది, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని ఆద్వానికి భారతదేశ అత్యున్నత పురస్కారం లభించడం గర్వించదగ్గ విషయం



**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఉప ప్రధాని, భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కె అద్వానికి భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయమని బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అన్నారు. ఈసందర్భంగా ఆయన అధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచండం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడం మురళీ, గంగాధర్, కాశెట్టి చంద్రశేఖర్, సాయి ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, వాసు, మధు గోపాల్, మద్దిలేటి తదితరులు కలిసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

## పంచలింగేశ్వర సన్నిధిలో వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి



**ఆస్పరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన పంచలింగేశ్వర స్వామిని ఆలూరు వైకాపా ఇంచార్జ్ బూచినేని విరుపాక్షి దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం 7గంటలకు గ్రామ సర్పంచ్ వెంకటేష్, వైసిపి నాయకులు విరుపాక్షిని బాణసంచా పేల్చి డబ్బులతో ఘనస్వాగతం పలుకుతూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారిసన్నిధికి చేరుకున్నారు. ఆలయం వద్ద పంచలింగేశ్వర స్వామి నిర్వాహకులు శ్రీనివాసనాయనతో కలిసి విరుపాక్షి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీనివాసనాయన దీవెనలు తన కుటుంబానికి ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. అలాగే రాబోవు కాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తమకు ఆ దేవుడి దయ వల్ల ఆలూరు వైసిపి ఇంచార్జ్‌గా ప్రకటించడం నా అదృష్టమన్నారు. అనంతరం శ్రీనివాసనాయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మున్ముందు కూడా ఎన్నో పదవులు అలంకరిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, విరుపాక్షి సోదరులు శ్రీరాములు, వెంకటేష్, నాయకులు దత్తాత్రేయరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, హాలిగేర వెంకటరెడ్డి, డీలర్ సోమన్న, తలారి భీమన్న, వెంకటేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, మండల యూత్ నాయకులు మసాల ప్రకాష్, తలారి సూరి, మాజీ సర్పంచ్ యువరాజు, లక్ష్మన్న, జికె వీరేష్, నాగేంద్ర, మాజీ ఎంపిటిసి మోహన్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్‌ను పున:రుద్ధరించే పార్టీలకే మద్దతిస్తాం




**ఆదోనిలీగల్, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఓపీఎస్ పున:రుద్ధరించే పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఓట్ ఫర్ ఓపీఎస్ గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు బి.జీవిత, జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప తెలిపారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఓట్ ఫర్ ఓపీఎస్ గోడ పత్రికల్లో ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో ఓపీఎస్ అంశాన్ని చేర్చి గెలిచిన తర్వాత ఓపీఎస్ ఫైల్ పైన మొదటి సంతకం చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పింఛన్ భిక్ష కాదు హక్కు అని ఉద్యోగులకు పింఛన్ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సీనియర్ నాయకులు పాపయ్య, పెద్దయ్య, సునీల్‌రాజ్‌కుమార్, మల్లయ్య, నరసయ్యగౌడ్, రంగన్న, సుధాకర్, రాముడు, లింగన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, నగేష్, రంగన్న, యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - సురక్షితంగా గమ్యం చేరండి



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నంద్యాల ట్రాఫిక్ పోలీసులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్‌లు ర్యాలీ నిర్వహించారు. నంద్యాల బిటిని సెంటర్ నుండి ప్రారంభమయి ఫై జంక్షన్, మున్సిపల్ ఆఫీసు, సంజీవనగర్ గేట్, శ్రీనివాససెంటర్ మీదుగా టెక్కె మార్కెట్‌యార్డు వరకు ర్యాలీ సాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోటార్ సైకిల్‌పై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. మోటార్ సైకిల్‌పై అతివేగంగా ప్రయాణించి మీకు ప్రమాదం జరగడమే కాకుండా ఎదుటివారికి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. వాహనం నడిపేటప్పుడు ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల టౌన్ ఎస్ఐలు, ట్రాఫిక్ ఎస్ఐలు, డ్రైవింగ్‌స్కూల్ యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక టెక్నాలజీతో క్యాన్సర్‌కు చికిత్సలు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** క్యాన్సర్ అనే వ్యాధి ఆధునిక టెక్నాలజీ ద్వారా చికిత్సలు మరింత ప్రభావంతంగా ఉంటాయని క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్లు సున్నీతారెడ్డి, సురేఖతో పాటు శ్రీరామకృష్ణ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సును కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్ ప్రభాకరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స నిర్వహించినట్లు ప్రాణాంతకం కాదని ప్రజలు మరియు ప్రభుత్వాలు ఈరోగం పై ఆరోగ్యంతో నిరంతరం పోరాడాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కిమోతెరపి అనేది క్యాన్సర్‌కు ప్రత్యేక చికిత్స అని ఈవ్యాధి కణాలను చంపడానికి ఉపయోగపడుతుందన్నారు. చికిత్స లేకపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయని దేశంలో క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్యాధిపై అవగాహన కల్పించి వ్యాస పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు.

## ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులకు సన్మానం

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** దళిత సంఘాల ఆద్వర్యంలో శనివారం బిసి కార్యాలయం నందు ఆర్ దేవి ప్రసాద్ ఆద్వర్యంలో ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులను సన్మానించారు. ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులుగా టి దేవదాసు,వై రవికుమార్‌లను ఎన్నుకున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జై భీమ్ సాయిరాం మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో ఎక్కువగా అస్పృశ్యత, అంటరానితనం ఉందని,ఎస్‌సి,ఎస్‌టిలపై దాడులు జరుగుతున్నాయని అలాగే మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని నూతన కమిటీగా ఎన్నుకున్న సభ్యులు ముందుండి చూసుకుని సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుమ్మల బాలుస్వామి మాట్లాడుతూ ఆదోనిలో సబ్ కలెక్టర్ కార్యాలయం వచ్చిన తర్వాత ఆదోనికి ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమిటీ మెంబర్లను ఎన్నుకున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మాలమహానాడు డివిజన్ అధ్యక్షులు ఎల్లప్ప మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో ప్రతిగ్రామానికి ఒక అంబేద్కర్ భవనం లేక ఎస్‌సి కమ్యూనిటీ హాలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఎస్‌టి విజిలెన్స్ సభ్యుడు వై రవికుమార్ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు ఎక్కడ అన్యాయం జరిగినా మా దృష్టికి వచ్చిన వెంటనే ప్రతి సమస్యను అధికారుల దృష్టికి,డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యుడు దేవదాసు మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసిల ఏ సమస్యనైనా దగ్గరుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అంబేద్కర్ కల్పించిన హక్కులను నెరవేరుస్తామని ప్రతి గ్రామంలో ఒక కమ్యూనిటీ హాల్‌కి ప్రపోజల్ చేస్తామని హామీ ఇచ్చారు. దళిత నాయకులు,మాలమహానాడు టౌన్ ప్రెసిడెంట్ బొబ్బిలి, వైపి వీరేష్,కల్లుపోతుల రవి,మణికంఠ,వీరేష్,లక్ష్మన్న,కృష్ణ,లక్ష్మికాంత్,రామ్ నాయుడు,రమేష్,స్టీవా,నాగరాజు,నీలకంఠ,భీమా తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ మండల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..!



**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** దేవనకొండ మండల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు దేవనకొండ మండలంలో వెలమకూరు గ్రామం నుండి ప్రారంభమై గ్రామ,గ్రామాన పర్యటనల్లో భాగంగా శనివారం 2వరోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వైసిపి,టిడిపి ప్రభుత్వాలు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చెయ్యలేదని విమర్శించారు. ఆ రెండు పార్టీలకు మన నియోజకవర్గ అభివృద్ధి మీద..ప్రజల సంక్షేమం మీద..ఏమాత్రం ధ్యాస లేదన్నారు. టిడిపి,వైసిపి మోసపు హామీలకు మరొకసారి మోసపోవద్దని నియోజకవర్గ ప్రజలు,యువత, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పరమేష్,మధు,రమేష్,జవీద్,ఉసేన్,భాష,కృష్ణ, నరసింహులు,ప్రతాప్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల తహసీల్దార్‌గా జీవన్ చంద్రశేఖర్



**బేతంచెర్ల,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న బదిలీల్లో భాగంగా బేతంచెర్ల తహసీల్దార్‌గా ఆర్.జీవన్ చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.కడప అర్బన్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జీవన్ చంద్రశేఖర్‌ను బేతంచెర్లకు బదిలీ చేశారు.ఇందులో భాగంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు.అలాగే సాధారణంగా అందించే రెవెన్యూ సేవలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు పూలమాలలు,దుశ్శాలువలతో డిప్యూటీ తహసీల్దార్ సత్యదీప్,ఆర్ఐ శ్రీదేవి,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆళ్లగడ్డ ఎంపీడిఓగా వెంకటరమణారెడ్డి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఎంపీడిఓగా అన్నారెడ్డి వెంకట రమణారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2024 ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆళ్లగడ్డ ఎంపీడిఓగా ఉన్న ఎస్ మహబూబ్‌ఖాన్ బదిలీపై వెళ్లగా కడప జిల్లా మైదుకూరు ఎంపీడిఓగా పనిచేస్తున్న ఎ వెంకటరమణారెడ్డి ఆ స్థానంలోకి వచ్చారు. ఎన్నికల అనంతరం తిరిగి ఏవరిస్థానాలకు వారు బదిలీ అవుతారు. ఈసందర్భంగా ఎ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషిచేస్తానన్నారు. నా పరిధిలో అన్ని సచివాలయాలను పర్యవేక్షించి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చూస్తానన్నారు. సిబ్బంది విధులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈనెల 7న జరగాల్సిన జనరల్ బాడీ సమావేశం అసెంబ్లీ సమావేశాలు ఉన్న కారణంగా ఈనెల 4వ తేదికి మార్చడం జరిగిందన్నారు. మండల పరిధిలోని అయా శాఖల అధికారులు ప్రొగ్రేస్ రిపోర్టులతో ఆదివారం జరిగే జనరల్ బాడీ సమావేశానికి హాజరుకావాలన్నారు.

## రహదారి నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలి ; ఆర్టీఓ



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీఓ అధికారుల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్టీఓ నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ), సిసిరాదీప్తి జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైకు ర్యాలీ ప్రధాన రహదారులగుండా నూతన బ్రిడ్జి, పాత బస్టాండ్, ఎమ్మిగనూరు సర్కిల్, ఆర్ట్స్ కళాశాల వరకు బైకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీఓ, ఎంవీఐ మాట్లాడారు. బైకుపై వెళ్లేటప్పుడు వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. హెల్మెట్ పెట్టుకున్నప్పుడు లాక్ చేసుకుంటేనే ప్రాణాపాయం ఉండదన్నారు. లేకపోతే కిందకు పడినప్పుడు హెల్మెట్ ఎగిరిపోయి తలకు గాయాలపాలై మరణించే అవకాశం ఉందన్నారు. అలాగే కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. సీటు బెల్టు ధరించకపోతే కారు ప్రమాదానికి గురైనప్పుడు గాయాలపాలై ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. సీటుబెల్టు ద్వారా ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయ్యి కార్లలో కూర్చొన్న వారిని రక్షిస్తాయన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. 18 యేళ్లు నిండిన వారు మాత్రమే అది కూడా లైసెన్సులు పొందిన వారే రోడ్డుపై వాహనాలు నడపాలన్నారు. అలా లేని వారిపై ఆర్టీఓ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ గోపీచంద్, ట్రాఫిక్ సీఐ మంజునాథ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, పోలీసు, ఆర్టీఓ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేర్చడంలో తమవంతు పాత్రను పోషించింది వార్త

**- కర్నూలు జిల్లా వైకాపా యువజన విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీ నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి**
**--తెలుగు జాతీయ తెలుగు దినపత్రిక వార్త 2024 క్యాలెండర్ ఆవిష్కరణ**



**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేర్చడంలో తెలుగు జాతీయ దినపత్రిక వార్త తమ వంతు పాత్రను పోషించిందని కర్నూలు జిల్లా వైకాపా యువజన విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీ,ఎస్.బోయినపల్లి గ్రామ వైకాపా యువనాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు.మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో శనివారం తెలుగు జాతీయ దినపత్రిక వార్త-2024 క్యాలెండర్‌ను అశోక్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వార్త దినపత్రిక విలువలకు ఊపిరిపోస్తూ ప్రజాసంక్షేమపత్రికగా నిలిచిందన్నారు.అక్షరమే ఆయుధంగా నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి,చిన్నారులు రిషిక,రిషిత,వెల్దుర్తి వార్త పాత్రికేయుడు షేక్.అమీర్,ఆకిఫ్,చిన్నారి షేక్.అర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరి ఎంపిడిఓగా లక్ష్మినారాయణ



**ఆస్పరి,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ఆస్పరి ఎంపిడిఓగా లక్ష్మినారాయణ శనివారం భాద్యతలు చేపట్టారు. 2024ఎన్నికల్లో భాగంగా ఆస్పరి ఎంపిడిఓగా పనిచేస్తున్న రాణెమ్మ అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు. కొన్నిరోజులుగా అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా,ఇంచార్జ్ ఎంపిడిఓగా రాధమ్మ విధులు నిర్వహించారు. అనంతపురం జిల్లా యాడికి ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి నారాయణను ఆస్పరి ఎంపిడిఓగా నియమించడంతో శనివారం భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం తదితర సమస్యలను చేయిస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓ లక్ష్మి నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



**పత్తికొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** విధి నియామకాలు సక్రమంగా పాటిస్తూ వీలైనంతవరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన వైద్య సేవలు అందించిన జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలు హెడ్ నర్సు శాంతలక్ష్మి,వైద్యాధికారి వెంకటేశ్వర్లులకు మైత్రి చారిటబుల్ ట్రస్టు రామ్మోహన్ ఆద్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో హెడ్ నర్సు శాంతలక్ష్మి,వైద్యాధికారి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వైద్య సేవలు మెచ్చి ప్రభుత్వం నుంచి జిల్లా స్థాయి అవార్డు రావడం మాకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమయానుకూలంగా సేవలు అందించడం మా భాద్యత అన్నారు. అనంతరం చారిటబుల్ ట్రస్టు అధినేత రామ్మోహన్ మాట్లాడుతూ మన మండలంలో ఇద్దరికి జిల్లా స్థాయి అవార్డులు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. గత25సం॥లుగా నర్సుగా పనిచేస్తున్న శాంతలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవా,కళ్యాణి,సీనియర్ నర్సులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డకు చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారు వేట



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పారు వేట ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణానికి పారు వేట ఉత్సవ పల్లకీ చేరుకుంది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ ఆళ్లగడ్డకు చేరుకోగానే భాజా భజంత్రీలతో, మేళ తాళాలతో టపాసులతో అధికారులు, అనధికారులు, పట్టణ ప్రజలు, భక్తులు స్వామివారికి ఘనస్వాగతం పలికారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తెలుపు వద్ద సాంప్రదాయ ప్రకారం పల్లకీలోని ఉత్సవ మూర్తులకు డిఎస్పీ వెంకటరామయ్య, సిఐ రమేష్‌బాబు, ఎస్ఐలు నగీనా, వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనరు రమేష్‌బాబు, పురపాలక సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ట్రెజరీ సిబ్బంది పాలడైరీ చైర్మన్ ఎస్ వి జగన్‌మోహన్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దాకు సన్మానం



**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు జిల్లాకు బదిలీఐ వెళ్తున్న వెల్దుర్తి మండల తహశీల్దార్ శివరాముడును శనివారం రాత్రి మండల తహశీల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.రెవెన్యూ సిబ్బంది,మండలంలోని జర్నలిస్టులు,విలేజ్ సర్వేయర్లు,కార్యాలయం సిబ్బంది శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన నెలల్లో అందరితో కలివిడిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.ప్రజలు,రైతుల మన్ననలు పొందారన్నారు.సన్మాన గ్రహీత తహశీల్దార్ శివరాముడు మాట్లాడుతూ రెవెన్యూసిబ్బంది,పాత్రికేయులు సైతం తమకు సహకారం అందించారని గుర్తుచేసుకొని బావోద్వేగానికి లోనయ్యారు.బదిలీలు తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మసా_న్,జూ నియర్ అసిస్టెంట్ మేరి జూలి,మండలంలోని జర్నలిస్టుల సంఘం నాయకులు,విఆర్వోలు బివి.రమణారెడ్డి,ఉమ్మన్న,రామక్రిష్ణ,యల్లక్రిష్ణ,ప్రసాద్‌బాబు,విలేజ్ సర్వేయర్లు,సిబ్బంది మనోహర్,రాఘవేంద్ర,శ్రావణ్,రవి,గ్రామసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి - దాట్ల శ్రీరాములు



**బనగానపల్లె,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** దేశంలో పేదల అభ్యున్నతి కోరి సుస్థిర పాలన అందించేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల శ్రీరాములు యాదవ్ కోరారు.శనివారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.అయితే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశాయన్నారు.ప్రాంతీయ పార్టీలు కూడా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా అంశాన్ని తాకట్టుపెట్టాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తిరిగి బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.వైఎస్ షర్మిల ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరసన దీక్షకు పూనుకోవడం అభినందనీయమన్నారు.దేశంలో,రాష్ట్రాల్లో శాశ్వత ప్రయోజనాలు కల్పించే సంస్కరణ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.రైతు రుణమాఫీ,ఉచిత కరెంట్,రూ.500లకే గ్యాస్ సిలిండర్,మహాలక్ష్మి పథకం వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్,బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బాలు యాదవ్‌లతో కలిసి బనగానపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు.త్వరలోనే 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు భారీగా ఉంటాయని ఆయన తెలియజేశారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ అభిమానులు,కార్యకర్తలు ఉన్నారని వారందరిని కలుపుకుని పార్టీని తిరిగి అధికారంలోకి తెస్తామని తెలిపారు.ప్రాంతీయ,మతతత్వ పార్టీలను నమ్మవద్దని తెలిపారు.దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బేతంచెర్ల ఎంపిడివోగా రవిప్రసాద్



**బేతంచెర్ల,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా బి.వి.రవిప్రసాద్ బేతంచెర్ల ఎంపిడివోగా శని వారం బాధ్యతలు చేపట్టారు.అనంతపురం జిల్లా ఆగలి ఎంపిడివోగా పనిచేస్తూ బదిలీ పై రావడం జరిగిందని ఎంపిడివో తెలిపారు.ఎన్నికల సమయంలో అందరు సహకరించాలని ఆయన కోరారు.

## హాస్టళ్ళ నిర్వహాణ తీరుపై జిల్లా న్యాయసేవా అధికారి అసంతృప్తి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** పట్టణంలోని హాస్టళ్ళ నిర్వహాణా తీరుపై జిల్లా న్యాయ సేవా సంస్థ (కర్నూలు)కార్యదర్శి సి.హెచ్.వెంకటనాగ.శ్రీనువాసరావు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం ఆయన బాలుర, బాలికల హాస్టళ్ళను, సబ్‌జైలును అకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో హస్టళ్ళ నిర్వహాణాధికారులు ఎవరు అందుబాటులో లేక పోవడంతో తగినంత విద్యార్థులు లేరని వివరాలను వంట మనిషిని అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ళలో పరిశుభ్రత లోపించిందని, విద్యార్థులు ఎందుకు తక్కువ ఉన్నారని, వారికి నాణ్యమైన ఆహారం మెను ప్రకారం ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. హాస్టళ్ళలో కనీస మౌళిక వసతులు సరిగా లేవని విద్యార్థులు తెలిపారు. స్టోర్ రూములకు తాళాలు వేసుకొని పోవడంపై ఆరాతీసారు. పనితరు మారాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం సబ్‌జైలు సందర్శంచి ఖైదీలలో ఎవరైనన బాల నేరస్తులు 18ఏళ్ళ లోపు వారు ఉన్నారా అని ప్రతి ముద్దాయిని పిలిచి వారి వయస్సుఅడిగి తెలుసుకొని బాలనేరస్తులు లేరని తెలిపారు.

## జనసైనికుడి కుటుంబానికి జనసేన నాయకుల పరామర్శ

**- ఆర్థిక సహాయం అందజేత**



**బనగానపల్లె,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన రవికుమార్ అనే జనసేన క్రియాశీలక సభ్యుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ బనగానపల్లె కో ఆర్డినేటర్ పత్తి సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం మృతుడు రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జనసేన పార్టీ తరుపున కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పత్తి సురేష్ బాబు మాట్లాడుతూ మృతుడు రవి కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని జనసేన పార్టీ తరుపున వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రవికుమార్ జనసేన క్రియాశీలక సభ్యునిగా ఉన్నప్పుడు పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు భాస్కర్,జిల్లా ప్రోగ్రామ్ సభ్యులు చిన్నబాబు,గురప్ప,నాగప్రసాద్, కిట్టు,అజిత్‌రెడ్డి,ప్రసాద్,ఖాసీం,షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరిక



**బనగానపల్లె,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు పట్టణంలోని కూరగాయల మార్కెట్ హమాలీలు 20 కుటుంబాలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో ఉసేన్‌వలి,నాగేంద్ర,పరమేష్,శ్రీనివాసులు, చంద్ర,గోపాల్,అబ్దుల్లా, వెంకటేష్,రాజా,ఉసేన్,నాగార్జున,శేఖర్,షంషీర్,సురేంద్ర,బాలకృష్ణ,రసూల్,శేసు ,బాలచంద్రుడు,బాలు,రమేష్,వెంకటేష్,గురప్ప,రవిలకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నేతగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అందించడం జరిగిందని అందుకు ఆకర్షితులై శనివారం కూరగాయల మార్కెట్‌కు చెందిన హమాలీలు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందన్నారు.పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు.2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శాసనసభ్యునిగా తనను మరోమారు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూరగాయల రహిమాన్,వార్డుమెంబర్ ప్రసాద్, నారాయణ,ముర్తుజా ఉసేన్,అలీ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

**e-Procurement Notice**

**Nandikotkur Municipality,** Old Bus Stand, Nandikotkur,
Telephone No. 08513-280312., email id : mc.nandikotkur@cdma.gov.in

E-Tender :

**Tender Notification No.**1.18-3 / Development Works/NDKMPLTY/2023(3rd Call) Dt:03/02//2024 of the Nandikotkur Municipality.
2. Tender Notice No.20/Development Works/NDKMPLTY/2023 (2nd Call) Dt:03/02/2024 ofthe Nandikotkur Minicipality.
3. Tender Notice No. 21-1,11,12/ General Fund/Works/NDKTR/2024 of the Nandikotkur Municipality.
4. Tender Notice No.14-2/General Fund 2023-24/ENGG/Works/NDKTR/2023, (3rd Call)Dt.:03/02/2024 of the Nandikotkur Municipality.

| Name of the grant | Special Grant General Fund |
|---|---|
| No. of Works | 1) 02 No. of Work 2) 04 No. of Work |
| Tender Document download Start Date | Date :05.02.2024 Time : 11:00 A.M. |
| Tender Document download end date and time | Date : 13.02.2024 Time : 3.00 P.M |
| Last date and time of receipt of Bids | Date : 13.02.2024 Time 4:00 P.M |
| Date & Time for opening of Technical Bid | Date : 13.02.2024 Time : 5:00 P.M. |

E-Tender Website : https:/tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication : mc.nandikotkur@cdma.gov.in
Note : Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact : No.'s 8333903567, 833903566
Further details can be seen@ e-procurement market place at www.apeprocurement.gov.in

- P. KISHORE, Commissioner Nandikotur Municipality

